

# రెడ్ ట్రయాంగిల్

కొడవంటి కాశీపతిరావు
వి. వి. సూర్యనారాయణ

"అబ్బ... డాక్టర్..... ఈ బాధ.... ఈబాధ భరించలేను.... డాక్టర్..... ఆ.... భరించలేను..... అమ్మా......"

లేబర్ రూంలోంచి నాలుగోసారి పొరిటికొచ్చిన మాధవి కేకలు విన్పిస్తున్నాయ్.

"ఛ... ఉత్తి స్వార్థపరుణ్ని! కొడుకు కోసమని ఎంత బాధ పెడుతున్నాను మధుని! ఎంత నరకయాతన అనుభవిస్తోందో లోపల....." లేబర్ రూం బయట ఆ కేకలు వింటూ హృదయం పిండుకుంటున్నాడు శేషు బాధగా.

"డాక్టర్....."

"వ్వా... వెధవని.... లేకపోతే ఏమిటిది?"

"అబ్బా......"

'హాస్పిటల్... కాకపోతే మధూవింత కష్ట పడ్తూ ఎప్పుడైనా......"

"చచ్చిపోతున్నాను..... డాక్టర్....."

"మధూ..." అంటూ పిచ్చిగా గడ్డం పీక్కుంటూ లేచాడు శేషు.

ఏమయ్యిందోనయ్యిందంటూ పరుగెత్తుకొచ్చాడు కిష్టప్ప.

"ఏంలేదు.... ఏంలేదు.... ఆమెకెలా ఉందో అని....." కంగారుగా వారివైపు చూసాడు శేషు.

ఒకరి వెనకాల ఒకరు నవ్వుకున్నారు.... "అంత కంగారైతే ఎలాగండీ? ఇది మామూలేగా!....." అంటూ వెళ్ళిపోయారు.

ప్చ్..... వీళ్ళకేం తెలుసు? ఆ నవ్వుని ముఖం ఎంత కందిపోతోందో! ఆనాడు ముగ్గురు పిల్లలు చాలన్నది తనే. ఆ విషయమే మధూ పదేపదే హెచ్చరిస్తే ఎందుకు విన్లేదు తను? తన వివేకం ఏమయ్యింది? ఏ మగ పురుగుకోసం... ఛీ... ఏం మనిషిని నేను..... లోలోన తిట్టుకుంటూ బెంచికి చేరబడ్డాడు శేషు.

నొప్పులు కొంచెం తగ్గినట్టున్నాయ్. మాధవి కేకలు వినిపించలేదు. వాతావరణం నిశ్శబ్దమైంది. శేషు కాస్త కుదుట పడ్డాడు..... రెండు రోజులనుండీ నిద్ర లేమికి కళ్ళు మూతలు పడుతున్నాయ్

అరమూతలు పడుతూన్న కళ్ళకు గతం లీలగా కన్పిస్తోంది.......

* * *

"మనకు ముగ్గురు పిల్లలకన్నా ఎక్కువవద్దు" మల్లెపూల తోరణాల మధ్య మెత్తగా గుండెలమీద తలపెట్టుకుని తన గుండె చెప్తున్న ఊసులు మౌనంగా వింటున్న భార్యతో అన్నాడు శేషు.

అగరొత్తులవాసన, అరముగ్గిన ఆపిల్స్ వాసన కలగాపులగమై గుప్పుగుప్పుమని కొడుతూంటే అరమోడ్పు కళ్ళతో ప్రియుని చేరువలో ఉన్న మాధవికి మాటలెలా విన్పిస్తాయ్?

"నోయ్.... వింటున్నావా?" అంటూ కదిపాడు శేషు.

"ఊఁ" మత్తుగా మూల్గింది మాధవి.

"ఏమిటి?"

"అదే.... మధూ... మధూ.... అంటూ మెత్తగా పిలుస్తున్న మీ గుండె....."

"అఘోరించినట్టుంది.... నే చెప్పింది విన్లేదూ?"

"ఏం చెప్పారూ?" భర్త గొంతులో విసుగు ధ్వనిస్తే మత్తు విదుల్చుకొంది మాధవి.

"జాగ్రత్తగా బుద్ధిగా విను. మన భవిష్యత్ సంసారానికి ప్లాన్. మనకు ముగ్గురు పిల్లలకన్నా ఎక్కువవద్దు. అందులో రెండు వన్నెలూ, ముద్దుకో మైనన్నాను. నంబర్ వన్ పిల్లాడయితే ఛాన్స్

కొట్టినట్లే! ఏం అంటావ్, రిటైరయ్యేవరకీ చేతి కిందొస్తాడు కదా....."

"ఛీ.... ఇప్పుడీ కబుర్లేవిటి? శుభమా అంటూ మొదలైన తొలిరాత్రి బావా యిది. ఫామిలీప్లానింగ్ కబుర్లిప్పుడొద్దు బాబూ. ఇంతమంచి సమయంలో రిటైరయ్యేవరకూ ఎలాఆలోచించ గలుగుతున్నారో" విసుగ్గా నవ్వుతూ అంది మాధవి.

"ఏడిసావ్ లేవోయ్..... మొదటిరాత్రేవిటి... పుస్తె కడుతున్నప్పుడైనా పెళ్ళి కూతురి చెవిలోవూది హెచ్చరించటంలో తప్పులేదు. ఈ రాత్రి మధురమైనదీ, మరపురానిదీను.... అవునా ? అంటే తనే ఈనాటి వూసులు, బాసలు జీవితాంతం గుర్తుంచుకోవచ్చును. గుర్తుంటాయ్ కూడా.... వింటున్నావా?"

"ఊఁ..."

"అదీకాక..... ఇతిదేశానికి అత్యవసరమైనది... మనలాగే అందరూ ఇప్పుడెందుకీ కబుర్లు అంటూ వాయిదా వేసుకుంటూవస్తే..... మరికేవుంది.... అమాంతం గంపెడు సంతానం..... దేశానికి పోషించలేని జనాభా..... ఆహారసమస్య.... సివిల్‌వారూను. అంచేత భార్యాభర్తలిద్దరూ ఈ విషయంలో క్లియర్‌గా ఉండాలి. అందుకే చెప్తున్నాను.....".

"వూ."

"ఇక తమరి అభిప్రాయం సెలవివ్వాలి."

"దేనిమీద?"

"అదే రెడ్‌ట్రయాంగిల్....."

"ఆ విషయంలో రెండు అభిప్రాయాలకు తావే లేదు కానీ..... దయచేసి ఆటాపిక్ డ్రాప్ చెయ్యమని నా కోరిక....."

"మరి అందం?"

"వూహూ."

"ప్స్....."

* * *

మొదటి కాన్పుకు కొడుకు కాకుండా ఆడ పుట్టినందు కాట్టే బాధపడలేదు శేషు.

"చూసారా పాపాయెంత బావుందో!" అంటూ మాధవి గర్వంగా నవ్వింది. బోధపడినట్టు పాప కూడా నవ్వింది.

రెండునవ్వులూ ఒక్కటే.

ఒక్క నవ్వుకే తను ఆఫీసు బడలిక, కష్టం అన్నీ మర్చిపోతుండేవాడు. ఇప్పుడాఫ్టరాల్ కొడుకు పుట్టలేదన్న బాధ రెండునవ్వుల్లో మర్చిపోలేడూ?

మరో ఏడాదిన్నరకు రమ పుట్టింది. రమ పుట్టినప్పుడు ఉత్సాహం కొంచెం మందగించినా శేషుబాధపడ్లేదు. అయితే బాధపడనీకుండా ఉండనివ్వలేదు లోకం.

తల్లి దండ్రి వచ్చినపుడు, "ఏమిటో! వంశోద్ధారకుడు నాపేరుతో పుడితే కళ్ళారాచూద్దామని ఉంచానా......ప్స్!" అంటూ నాన్నగారు అమ్మతో నిరాశగా అన్నప్పుడూ.........

చాలమంది ఫ్రెండ్స్ కూడా, "అవునట్రా రెండోది మైనస్సే! కట్నాలిచ్చుకోవటానికి డబ్బేమైనా వెనకేస్తున్నావా లేదా?" అని సానుభూతి వ్యక్తం చేసినపుడూ.......

శేషు బాధ పడక తప్పలేదు.

మావగారూ, అత్తగారూ మాట్లాడినప్పుడనిలోపని.....ఆడుతోన్నే వాళ్ళ రెండో అమ్మాయికి పెళ్ళిసంబంధం కుదుర్చు కోవటానికి వచ్చామని చెప్పినపుడు" "అయితే అయితే తొందరలో పప్పన్నం పెడతారన్నమాట." అని సరదాగ అన్నాడుశేషు.

"తప్పుతుందటోయ్.. ఆడపిల్లన్న తర్వాత తండ్రికి గుండెల మీద కుంపటే కదానాయనా.." అన్నారాయన వేదాంతిలా. మాధవి ముఖంకేసిజాలిగా చూస్తే నవ్వు కుంటూ అటు తిరిగిపోయింది.

మావగారున్నంతసేపు గుండె కుంపటిలా భారంగా తోచింది.

ఆయన వెళ్ళగానే మాధవి పకపకానవ్వింది.

"ఎందుకలా నవ్వుతావ్?" అంటూ ఆశ్చర్యంగా చూసేడు శేషు.

"మిమ్మల్ని, మీ మనస్తత్వాన్ని చూసి" అంది ఇంకా నవ్వుతూనే.

"ఏం?"

"కాకపోతే ఏమిటండీ? ఇంత చదువుకున్న మీరు కూడా ఆడపిల్లపుడితే ఏదో కొంప మునిగినట్టు బాధపడుతున్నారు. ఆడపిల్లయితేనేం చూడండి...ముత్యాల్లా ఎలా ఉన్నారో! చూడండి మీకూతుళ్ళ వైపు....." ఆవేశంతో ఉమని ముందుకు తోసి, రమని ఒళ్ళో ఉంచుతూ శేషుని కుదిపింది మాధవి.

ఆశ్చర్యంగా అలాగే ఉండిపోయాడుశేషు.

"చూసారా? వీళ్ళముఖాలకేసి? ఈఆణిముత్యాలకన్నా కట్నమే ఎక్కువనుకునే తలమాసిన వాళ్ళెవరైనా ఉంటారా? ఈముత్యాలు మనకే అలంకారం కాదా? ఆడపిల్లలయితేమాత్రం చదువుకోలేరా? సంస్కారం అలవరచుకోలేరా? ఉద్యోగాలు చెయ్యలేరా? ఉద్ధరించలేరా?.... ఏమండీ, ఏం చెయ్యలేరు?" ఆవేశంతో ఊగిపోయింది. మాధవి.

"నిజమే" అంటూ నిర్లిప్తంగా సమాధానమిచ్చేడు శేషు.

"ఏమండీ... ఇంకా అలాగే ఉన్నారు.. గాలిపోయిన బెలూన్‌లా". అంతలోనే పకపకనవ్వేసింది మాధవి......" "ఏమిటి చెప్పానో విన్నారా? ఆడపిల్లలు ఉద్యోగాలు చెయ్యలేరా? ఉద్ధరించలేరా? దేశాలే ఏల్తున్నారే....."

"ఏలకేం? మనదేశం చూడు ఎంతబావుందో" నవ్వుతూ అన్నాడు శేషు.

"మీరలా అంటే......"

"ఊరుకోవు. నాకు తెలుసు. నాఉద్దేశ్యం అది కాదు మధూ ..అపుత్రస్య గతిర్నాస్తి అని పెద్ద





[illegible] లభించును.

Advt. Permatted under G.O MS. No. 1121

కావలెను

రాంచి (Ranchi) (బీహారు రాష్ట్రము) లో 'ఆంధ్ర పత్రిక', 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక', 'భారతి' లను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ ఏజెంటు కావలెను.

మేనేజరు,

మద్రాసు-1. ఆంధ్ర పత్రిక.

# రెడ్ ట్రయాంగిల్

వెళ్ళిపోయింది.

"ఆ!" అంటూ దబ్బున బెంచీ మీద పడిపోయాడు శేషు.

కాస్సేపట్లో మళ్ళా వచ్చి "సార్ సార్... మీకు మరో ఆడపిల్ల..." అంది సిస్టర్.

"ఆ! ఆ!" అంటు వో . పలించేసేడు శేషు.

మరో పది నిమిషాల్లో మరింత ఉత్సాహంతో వస్తూనే "సార్సార్సార్.... మీకు యింకో ఆడపిల్ల!" అంది.

"ఆ ఆ ఆ!" నమ్మలేక పోయాడు శేషు. పిచ్చిగా అరిచేడు.... "సిస్టర్.... నిజమేనా! నిజం కాదని చెప్పండి సిస్టర్....వేళాకోళంగా అన్నారు కదూ!"

"వేళాకోళ మేమిటండీ? నిజంగానే! మీకు ట్రిప్లెట్స్ పుట్టారు. ముగ్గురూ మూడు మంచి ముత్యాలే అనుకోండి.... భలేగా ఉన్నారు. నే నింత వరకూ యింత చక్కని బిడ్డల్ని చూళ్లేదు.....' అంటూ లోపలికి హడావుడిగా వెళ్ళిపోయింది సిస్టర్.

* * *

గైనిక్ స్పెషల్ లోనికి వెళ్తూనే మాధవి మంచం ప్రక్కనే వున్న కుర్చీమీద కూర్చుండి పోయాడు శేషు. మెల్లగా మంచం మీదికి దృష్టి పోనిచ్చాడు.

మాధవి నిండుకుండలా వుంది. ప్రక్కనే ముగ్గురు పిల్లలూ మూడు చందమామల్లా ఉన్నారు. మంచం ప్రక్కనే చిట్టి చెల్లాయిల్ని చూస్తూ ఉమ, రమ, హేమ నిల్చుని ఉన్నారు. వాళ్ళందర్నీ చూడగానే...."అమ్మో.... ఆరుగు రాడపిల్లలే!" అనుకున్నాడు. మాట్లాడలేక ఆరుగురినీ మార్చి మార్చి చూస్తున్నాడు శేషు.

"ఏమండీ!" మృదువుగా పిల్చింది మాధవి "నా మీద కోపమా?"

"ఛ.... నీ మీ దెందుకూ కోపం?"

"మరి మాట్లాడరేం? వీళ్ళ మీదా కోపం?"

మౌనంగా పెద్ద వాళ్ళ ముగ్గుర్నీ దగ్గరికి తీసుకున్నాడు శేషు.

"పిచ్చి! ఎందుకు బాధపడతారు? ఆరుగురైతే మాత్రం..... మన పిల్లలే మనకు భారమా? అల్లుళ్లే రాకపోతారా ఏమిటి?"

అల్లుళ్ళనగానే శేషుకి నవ్వొచ్చింది.

"అలా నవ్వారి హాయిగా. మరి బాధ పడొద్దు" అని చటుక్కున.... "పోనీ.... మరో ఛాన్సు చూద్దామా.... కొడుకు కోసం?" అంది కొంటెగా.

"వా నోయ్! బలే బుద్ధొచ్చింది. ఇప్పుడే పనిగడతాను." అంటూ ఠక్కున లేవబోయాడు శేషు. అతని చెయ్యి పట్టుకుని ఆపింది మాధవి. "మీరు కాదు..... నేనే చేయించుకుంటాను." అంది మెల్లగా కళ్ళు దించుకుని.

"పదగా! [?] ఇంతవరకూ పడ్డ కష్టం చాలకనా యింకా....." అన్నాడు శేషు ఆప్యాయంగా మాధవి తల నిమురుతూ.

"అదేం కష్టం కాదుట... చిన్న ఆపరేషన్ అని చెప్పింది డాక్టర్.... అదిగో ఆ కేస్ షీట్ క్రిందనే కన్సెంట్ ఫారం ఉంది. దాని మీద మీరు సంతకం చేస్తే చాలుట..... రేపే చేస్తారుట."

శేషుకి మాధవి దేవతామూర్తిలా కన్పిస్తోంది. ఆరాధనాపూర్వకంగా అలానే ఆమె పెద్ద కళ్ళల్లోనికి చూస్తూ ఉండిపోయాడు.

"ఏం.....అందంగా ఉన్నానా?"

మాధవి పెదాలు దోరగా అందంగా కదిలేయి. ■



అక్టోబర్ 21 వ తేదీన అజాద్ హింద్ ప్రభుత్వం 25 వ వార్షికోత్సవం న్యూఢిల్లీలోని లాల్ ఖిల్లాలో జరిగింది. ఆ సందర్భంగా విడుదలచేసిన ప్రత్యేకతపాలాబిళ్ళను పట్టుకొని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ సుభాష్ చంద్ర బోస్‌కి జోహారులు అర్పిస్తున్న దృశ్యం.